పత్రికా ప్రకటన

# ఫ్లిక్ కార్ట్ హోల్ సేల్ ద్వారా కిరాణాలు, స్థానిక ఎంఎస్ఈల కోసం డిజిటల్ ప్లాట్‌ఫాం

**బీ2బీ హోల్‌సేల్ సెక్టార్‌లోకి ఫ్యాషన్ కేటగిరీల ద్వారా అరంగేట్రం, మొదటి దశలో 50 బ్రాండ్లను మరియు 250 స్థానిక ఉత్పత్తిదారులను ఆన్‌బోర్డ్ చేసుకోవడం లక్ష్యం.**
**- కిరాణాదారులు, రీసెల్లర్లు & ఎంఎస్ఈలు సులభంగా రుణ సదుపాయం పొందే అవకాశం. విస్తృతి శ్రేణిలో నాణ్యమైన ఉత్పత్తుల లభ్యత, ఫ్లిప్‌కార్ట్ విధానాల ద్వారా మైక్రోమార్కెట్ బీ2బీ&బీ2సీ విజ్ఞాన అంశాలు, ఆర్డర్ ట్రాకింగ్ సౌలభ్యాన్ని సులభంగా పొందే విధానాలు.**

బెంగళూరు, సెప్టెంబర్ 2, 2020:
ఫ్లిప్‌కార్ట్ హోల్ సేల్, భారతదేశంలో రూపుదిద్దుకున్న డిజిటల్ వ్యాపార విపణిలో విశేష గుర్తింపు పొందిన ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ యొక్క బీ2బీ సంస్థ నేడు కీలక ప్రకటన చేసింది. స్థానిక ఉత్పత్తిదారులు, రీటైలర్లకు అనుసంధానం చేయడం మరియు టెక్నాలజీ ఆధారంగా హోల్‌సేల్ మార్కెట్ నిర్వహణ మొత్తం అరచేతి ద్వారా నిర్వహించే సామర్థ్యాన్ని సొంతం చేసుకోగలరు.

ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ రిటైల్ ఎకోసిస్టమ్‌కు సంబంధించి వన్ స్టాప్ సొల్యూషన్ కేంద్రం. సరైన ధరలో విస్తృత శ్రేణిలో ఉత్పత్తులు లభించడం, టెక్నాలజీ ఆధారంగా తమ వ్యాపారాలను పెద్ద ఎత్తున విస్తరించుకునే సామర్థ్యాన్ని భారతీయ వ్యాపారవేత్తలకు ఈ కేంద్రం అందించనుంది. ఈ ప్లాట్‌ఫాం ప్రస్తుతం ఫ్యాషన్ రీటెయిలర్లకు ముఖ్యంగా ఫుట్‌వేర్ మరియు అప్పరెల్ అందుబాటులో ఉంది. గురుగ్రామ్, ఢిల్లీ మరియు బెంగళూరులో ప్రస్తుతం అందుబాటులో ఉండగా ముంబైలో అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ సంవత్సరం చివరి నాటికి ఫ్లిప్‌కార్ట్ భారతదేశంలోని 20 నగరాలకు మరియు హోం & కిచెన్ మరియు గ్రోసరీ రంగంలోకి విస్తరించాలనే ప్రణాళికలతో ఉంది. ఈ బీ2బీ ప్లాట్‌ఫాంను రీటెయిలర్లు గూగుల్ ప్లే స్టోర్ నుంచి యాప్ డౌన్ లోడ్ చేసుకోవడం ద్వారా వినియోగించుకోవచ్చు. రాబోయే 2 నెలల కాలంలో 300 వ్యూహాత్మక భాగస్వామ్యులు మరియు 2 లక్షల లిస్టింగ్‌లను పొందడం లక్ష్యంగా కృషి చేస్తోంది. దీంతో పాటుగా ఈ ప్లాట్‌ఫాం ద్వారా 50 బ్రాండ్లను మరియు 250 మంది స్థానిక ఉత్పత్తిదారులను రాబోయే కాలంలో అందుబాటులోకి తీసుకురానుంది.

**ఆదర్శ్ మీనస్, ఫ్లిప్‌కార్ట్ హోల్ సేల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు హెడ్** ఈ సందర్భంగా మాట్లాడుతూ, ``టెక్నాలజీ ఆధారంగా వ్యాపారాన్ని మరింత సులభ, సమర్థవంతంగా నిర్వహించడం తద్వారా భారతదేశంలోని కిరాణాదారులు మరియు ఎంఎస్ఎంఈలకు ఆర్థిక స్థిరత్వం కల్పించడం ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ యొక్క ప్రధాన ఉద్దేశం. సంస్థ యొక్క బీ2బీ బలమైన నెట్ వర్క్ వల్ల కిరాణాదారులు మరియు ఎంఎస్ఎంఈల యొక్క లక్ష్యాలు సొంతం చేసుకునే వీలు కల్పిస్తోంది. సరైన ధర, టెక్నాలజీతో మెరుగైన సేవలు అందించడం తద్వారా వారి సేవలు మరింత ఫలవంతంగా ఉండేలా కృషి చేస్తోంది. గ్రోసరీ, జనరల్ మర్కండైజ్స్ లేదా ఫ్యాషన్ వంటి వాటికి ఒకే కేంద్రంగా పొందే సౌలభ్యం పంచుకునే వీలు ఉంటుంది. ఆకర్షణీయమైన పథకాలు మరియు ఇన్సెంటివ్‌లు, డాటా ఆధారితంగా పొందగలిగే స్టాక్ సెలక్షన్ సదుపాయాలు, వేగవంతమైన మరియు విశ్వసనీయమైన నెట్ వర్క్ వల్ల వినియోగదారులు ఉత్తమమైన సేవలు పొందవచ్చు.` అని వెల్లడించారు.

ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ వినియోగదారులకు నగదు సంబంధిత సదుపాయాల విషయంలో సులభంగా రుణం పొందేందుకు క్రెడిట్ విధానం కల్పించబడింది. విస్తృత శ్రేణిలో లభించే ఫ్లిప్‌కార్ట్ యొక్క ఆధీకృతమైన నాణ్యత గల ఉత్పత్తులు, సులభంగా ఆర్డర్ చేయడమే కాకుండా సౌకర్యవంతంగా రిటర్న్ చేయగలిగే సదుపాయం, నేరుగా దుకాణాలకే వేగంగా ఉత్పత్తులను డెలివరీ చేయగల సదుపాయం మరియు సౌలభ్యంగా వాటిని ట్రాక్ చేయగలడం సాధ్యమవుతోంది.

ఫ్లిప్‌కార్ట్ ఎకోసిస్టమ్‌కు చెందిన బీ2బీ మరియు బీ2సీ సమాచారాన్ని, సహాయాలను ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ వినియోగదారులు సొంతం చేసుకోవచ్చు. ఈ సౌలభ్యం ద్వారా భాగస్వామ్యులు తమ పరిధిలోని వినియోగదారులు యొక్క డిమాండ్‌లను మరింత విపులంగా తెలుసుకోవచ్చు. తద్వారా వారికి కావాల్సిన సరైన వాటిని కొనుగోలు చేయవచ్చు వాటిని అమ్మవచ్చు. బెస్ట్ ప్రైస్ టీమ్ యొక్క బలమైన మర్చండైజింగ్ అనుభవం ఈ సేవల్లో వినియోగించుకోనుంది. బ్రాండ్లతో ఉన్న బలమైన అనుబంధం, కిరాణాలకు సేవలు అందించడంలో బలమైన డీఎన్ఏ మరియు బెస్ట్ ప్రైస్ స్టోర్లను 12 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న అనుభవం ఉపయోగపడుతుంది. ఈ ప్రత్యేకతల కారణంగా వెలకట్టలేని సమాచారం లభిస్తుంది మరియు క్షేత్రస్థాయిలోని పరిజ్ఞానం ఉండటం వల్ల సేవలు మరింత మెరుగ్గుఆ అందించగలుగుతారు. ఫ్లిఫ్‌కార్ట్ హోల్‌సేల్ వ్యాపారంలో భాగస్వామ్యమైన కిరాణాదారులు మరియు ఎంఎస్ఎంఈల యొక్క లక్ష్యాలన్నీ నిజం చేయగలుగుతుంది.

భారతదేశం మార్కెట్ ఎదుగుతోంది. ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ ఆవిష్కరించడం ద్వారా కిరాణాలు మరియు ఎంఎస్ఈలు వ్యాపారం చేసుకోవడం మరింత సులభం అవుతుంది. భారతదేశంలోని రిటైల్ వ్యాపార విధానంలో భాగమైన వీరిని అభివృద్ధిపథంలో నడిపించేందుకు కావాల్సిన టెక్నాలజీ సౌలభ్యాలు, ఈ-కామర్స్ రంగంలో వినియోగదారుల సేవల కోసం విస్తృత శ్రేణిలోని నాయకత్వం, భారతదేశంలోని పరిశ్రమను సమర్థవంతంగా అర్థం చేసుకున్న పరిజ్ఞానం సాధ్యమవుతుంది.

ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ యొక్క మరింత సమాచారం కోసం https://flipkartwholesale.com/ను సంప్రదించవచ్చు.

ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ యాప్ గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంది.

**About the Flipkart Group**

The Flipkart Group is one of India's leading digital commerce entities and includes group companies Flipkart, Myntra, and PhonePe. Started in 2007, Flipkart has enabled millions of consumers, sellers, merchants and small businesses to be a part of India's e-commerce revolution, with a registered customer base of over 250 million, offering over 150 million products across 80+ categories. Our efforts to democratize e-commerce in India, drive access and affordability, delight customers, create lakhs of jobs in the ecosystem and empower generations of entrepreneurs and MSMEs has inspired us to innovate on many industry firsts. The recent launch of Flipkart Wholesale, our new digital marketplace, is a testament to our commitment to accelerate the growth of kiranas and MSMEs in India. Flipkart is known for pioneering services such as Cash on Delivery, No Cost EMI and easy returns – customer-centric innovations that have made online shopping more accessible and affordable for millions of Indians. Together with Myntra, which holds a prominent position in the online fashion market, PhonePe, India's fastest growing digital payments platform, and now Flipkart Wholesale, the Flipkart Group will continue to steer the transformation of commerce in India through technology.

**For more information, please write to media@flipkart.com.**